www.aksharadarbar.com
మంగళవారం 16, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :190 | పేజీలు : 05 | వెల : 05

రేపే హైదరాబాద్‌లో నిమజ్జనం

- గ్రేటర్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- నగరవ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- పోలీసు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని కీలక ఆదేశాలు
- సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచన
- భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..
- టీజీ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

03

ఇంతే బరితెగింపా..?

- రూ.కోట్ల విలువైన భూమి ఆక్రమణ
- యజమానికి తెలియకుండానే కాజేసిన కేటుగాళ్లు

మరిన్ని కథనాలు రేపటి సంచికలో

కాజీపేట మండలంలో దర్గాగా రెండున్నర ఎకరాలు కబ్జా..

రెవెన్యూశాఖలోని కొందరు అధికారుల తీరుతో మొత్తం డిపార్ట్‌మెంట్‌కే చెడ్డ పేరు వస్తోంది. స్వప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కుతుండటంతో అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. పైసలిస్తే చాలు బరితెగించి దోపిడీదారులతోనూ కుమ్మక్కై భూములను మాయం చేస్తున్నారు. అమాయకుల జీవితాలతో ఆడుకుంటూ వాళ్లను రోడ్డున పడేస్తున్నారు. ఇలాంటి ఘటనే ఒకటి తాజాగా హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తప్పుడు పత్రాలు సృష్టించి యజమానికి తెలియకుండానే అత్యంత విలువైన రెండున్నర ఎకరాల భూమిని ఇద్దరు కేటుగాళ్లు ఏడాదిన్నర క్రితం కాజేశారు. ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిన తహసీల్దార్ కబ్జాదారులకే అండగా నిలిచారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిని ప్లాట్లు చేసి అమ్ముకున్నారని, ఈ దందాలో తహసీల్దార్‌కు వాటా ఉందని ఆరోపిస్తున్నారు. భర్తను, కొడుకును కోల్పోయి పుట్టెడు దుఖంలో ఒంటరిగా బతుకుతున్నానని, తనకు ఆదెరువైన భూమిని అక్రమంగా లాక్కున్నారని వృద్ధురాలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఈ క్రమంలోనే తనకు జరిగిన అన్యాయంపై ఆమె న్యాయ పోరాటం చేస్తున్నారు. తన రెండున్నర ఎకరాల భూమిని లాక్కున్న అక్రమార్కులతోపాటు వారికి అండగా నిలిచిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనపై హనుమకొండ జిల్లా కలెక్టర్‌తోపాటు వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిసి ఫిర్యాదు చేశారు. కాజీపేట మండలం మడికొండలో రెండున్నర ఎకరాల భూమిని అక్రమంగా మింగిదెవరు...? వృద్ధురాలికి తెలియకుండా ఆమె భూమిని కొల్లగొట్టిన కేటుగాళ్లు ఎవరు..? ఈ పథకంలో సూత్రదారులు, పాత్రదారులు ఎందరు..? తదితర వివరాలు 'అక్షరదర్బార్'లో రేపటి నుంచి వరుస కథనాలు.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- కబ్జాదారులకు అండగా నిలిచిన తహసీల్దార్
- తప్పుడు పత్రాలు.. అఫిడవిట్‌తో గోల్‌మాల్...
- సంతకం పెట్టినందుకూ ముడుపులు..
- ప్లాట్లు విక్రయించాక రూ.లక్షల్లో వసూళ్లు
- తహసీల్దార్ స్వార్థంతో వారసత్వంగా వచ్చిన భూమిని కోల్పోయిన బాధితురాలు
- కొన్ని నెలలుగా వృద్ధురాలి న్యాయపోరాటం
- కలెక్టర్, సీపీని కలిసి ఫిర్యాదు..
- అక్షరదర్బార్ చేతిలో తహసీల్దార్ లీలలు.. కబ్జాదారుల దందాల చిట్టా..
- రేపటి నుంచి వరుస కథనాలు..

02

పోయి రా గణపయ్య..

- గంగమ్మ ఒడికి గణనాథులు
- ఉమ్మడి జిల్లాలో వైభవంగా వినాయకుడి నిమజ్జనాలు
- కేరింతలు, నృత్యాల నడుమ శోభాయాత్రలు
- ఊరూరా.. వాడవాడనా ఆధ్యాత్మిక శోభ
- కన్నులపండువగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు
- ప్రత్యేక ఆకర్షణగా వరంగల్‌లోని 40 అడుగుల మట్టి గణపతి
- ట్రైసిటీ పరిధిలో 21 చెరువుల వద్ద భారీగా ఏర్పాట్లు

04

రేపు మంత్రి పొంగులేటి రాక..

- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు
- వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- హన్మకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష
- ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ కలెక్టర్ సత్య శారద

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- కాజీపేట మండలంలో దర్జాగా రెండున్నర ఎకరాలు కబ్జా..
- రూ.కోట్ల విలువైన భూమి ఆక్రమణ
- యజమానికి తెలియకుండానే కాజేసిన కేటుగాళ్లు
- కబ్జాదారులకు అండగా నిలిచిన తహసీల్దార్
- తప్పుడు పత్రాలు.. అఫిడవిట్‌తో గోల్‌మాల్...
- సంతకం పెట్టినందుకూ ముడుపులు..
- ప్లాట్లు విక్రయించాక రూ.లక్షల్లో వసూళ్లు
- తహసీల్దార్ స్వార్థంతో వారసత్వంగా వచ్చిన భూమిని కోల్పోయిన బాధితురాలు
- కొన్ని నెలలుగా వృద్ధురాలి న్యాయపోరాటం
- కలెక్టర్, సీపీని కలిసి ఫిర్యాదు..
- అక్షరదర్బార్ చేతిలో తహసీల్దార్ లీలలు.. కబ్జాదారుల దందాల చిట్టా..
- రేపటి నుంచి వరుస కథనాలు..

ఇంత బరి తెగింపా..?

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

రెవెన్యూశాఖలోని కొందరు అధికారుల తీరు వల్ల మొత్తం డిపార్ట్‌మెంట్‌కే చెడ్డ పేరు వస్తోంది. స్వప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కుతుండటంతో అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. పైసలిస్తే చాలు బరితెగించి దోపిడీదారులతోనూ కుమ్మక్కై భూములను మాయం చేస్తున్నారు. అమాయకుల జీవితాలతో ఆడుకుంటూ వాళ్లను రోడ్డున పడేస్తున్నారు. ఇలాంటి ఘటనే ఒకటి తాజాగా హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తప్పుడు పత్రాలు సృష్టించి యజమానికి తెలియకుండానే అత్యంత విలువైన రెండున్నర ఎకరాల భూమిని ఇద్దరు కేటుగాళ్లు ఏడాదిన్నర క్రితం కాజేశారు. ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిన తహసీల్దార్ కబ్జాదారులకే అండగా నిలిచారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిని ప్లాట్లు చేసి అమ్ముకున్నారని, ఈ దందాలో తహసీల్దార్‌కు వాటా ఉందని ఆరోపిస్తున్నారు. భర్తను, కొడుకును కోల్పోయి పుట్టెడు దుఖంలో ఒంటరిగా బతుకుతున్నానని, తనకు ఆదెరువైన భూమిని అక్రమంగా లాక్కున్నారని వృద్ధురాలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఈ క్రమంలోనే తనకు జరిగిన అన్యాయంపై ఆమె న్యాయ పోరాటం చేస్తున్నారు. తన రెండున్నర ఎకరాల భూమిని లాక్కున్న అక్రమార్కులతోపాటు వారికి అండగా నిలిచిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనపై హనుమకొండ జిల్లా కలెక్టర్‌తోపాటు వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిసి ఫిర్యాదు చేశారు. కాజీపేట మండలం మడికొండలో రెండున్నర ఎకరాల భూమిని అక్రమంగా మింగిదెవరు...? వృద్ధురాలికి తెలియకుండా ఆమె భూమిని కొల్లగొట్టిన కేటుగాళ్లు ఎవరు..? ఈ పథకంలో సూత్రదారులు, పాత్రదారులు ఎందరు..? తదితర వివరాలు 'అక్షరదర్బార్'లో రేపటి నుంచి వరుస కథనాలు...

కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త..!

కాంగ్రెస్ గీసుగొండ మండల అధ్యక్షుడు శ్రీనివాస్

అక్షర దర్బార్ గీసుకొండ : కుటుంబాన్ని స్వార్థ రాజకీయాలకు వాడుకొని తను ఎమ్మెల్యే గా ఓడిపోతే ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కౌశిక్ రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అహంకారపు మాటలు మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త అంటూ గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై మాట జారితే నాలుక కోస్తామని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ కు కాపలా కుక్కలా ఉండే నీకు, ప్రజాదరణ కలిగిన సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదన్నారు.

ఘనంగా పీసీసీ సభ్యుడు రామానంద్ బర్త్ డే

నర్సంపేట అక్షర దర్బార్ : నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకుడు టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



పోయిరా గణపయ్య ..

- గంగమ్మ ఒడికి గణనాథులు..
- ఉమ్మడి జిల్లాలో వైభవంగా వినాయకుడి నిమజ్జనాలు
- కేరింతలు, నృత్యాల నడుమ శోభాయాత్రలు
- ఊరూరా...వాడవాడనా ఆధ్మాత్మిక శోభ ..
- కన్నుల పండువగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు
- ప్రత్యేక ఆకర్షణగా వరంగల్ లోని 40 అడుగుల మట్టి గణపతి
- ట్రైసిటీ పరిధిలో 21 చెరువుల వద్ద భారీగా ఏర్పాట్లు ..

మానుకోటలో గణపతి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళినాయక్

అక్షరదర్బార్, హన్మకొండ: ఓరుగల్లు ఆధ్మాత్మిక శోభను సంతరించుకున్నది. గణేష్ నిమజ్జనం సందడి నగరంలో వైభవంగా ప్రారంభమైంది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన గణనాథులు తొమ్మిది రోజులపాటు పూజలందుకొని గంగమ్మ ఒడికి చేరుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో ఉత్సవ కమిటీలు, యూత్ కమిటీలు ప్రతిష్ఠించిన గణనాథులను నిమజ్జనం చేశారు. ఉదయం పూజల అనంతరం యువతీ, యువకుల కేరింతలు, నృత్యాల నడుమ శోభాయాత్రలు కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, ఊరేగింపులతో సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూశాఖల సిబ్బంది నిమజ్జనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వినాయక నిమజ్జనంతో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. కాగా, ఓరుగల్లులో ఈసారి గణపతి నవరాత్రులు ఆద్యంతం సందడిగా సాగాయి. విద్యుద్దీపకాంతులతో నగర వీధులు దేదీప్యమానంగా వెలిగిపోయాయి.

విస్తృత ఏర్పాట్లు..

గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు సత్య శారద, ప్రావీణ్యతోపాటు సీపీ అంబర్ కిశోర్ ఝా కొద్ది రోజులనుంచే అధికారులకు దిశానిర్దేశం చేయడమేగాక, చెరువుల వద్ద ఏర్పాట్లును స్వయంగా పరిశీలించారు. ఈక్రమంలోనే హనుమకొండ, వరంగల్, కాజీపేట పరిధిలోని బంధం చెరువు, కోట మల్లన్న చెరువు, గుండం చెరువు బెస్తం చెరువు, చినవడ్డేపల్లి చెరువు, రంగం సముద్రం చెరువు సిద్దేశ్వర గుండం తదిరర 21 చెరువుల వద్ద నిమజ్జనోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఈక్రమంలోనే నగరంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో మద్యం విక్రయాలు నిషేధించారు.

ఆధ్మాత్మిక వాతావరణం

గతంతో పోలిస్తే ఎక్కువగా విభిన్న గణపతులు కొలువు తీరాయి. వరంగల్‌లో 40 అడుగులతో తయారు చేసిన మట్టి గణనాధుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మండపాల వద్ద నిత్య పూజలతోపాటు భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సరస్వతీ, లక్ష్మీ పూజల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం రాత్రి సమయాల్లోనూ మండపాల వద్ద అన్నదానాల కార్యక్రమాలను నిర్వహించారు.

అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు రాజు

'సిద్ధార్థ' టీచర్లకు ఉత్తమ పురస్కారాలు

అక్షర దర్బార్,తొర్రూరు: పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. తాజాగా డివిజన్ కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రైవేట్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించారు. బోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతున్న సిద్ధార్థ హైస్కూల్ ఉపాధ్యాయులు డీకే రాజు, జె. కల్పనలు బెస్ట్ టీచర్ అవార్డులు అందుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, జిల్లా అధ్యక్షులు ముత్తినేని జయప్రకాష్ లు పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ పురస్కారాలు తమ బాధ్యతను పెంచాయని, విద్యలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ పురస్కారాలు దోహదపడతాయని సిద్ధార్థ ఉపాధ్యాయులు డీకే రాజు, కల్పనలు పేర్కొన్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్, చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావులు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న పద్ధతిలో బోధన సాగించి విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి పురస్కారాలు రావడం గర్వకారణమని కొనియాడారు.

నినాదాలు చేస్తున్న ఎంసీపీఐ నాయకులు

సాయుధ పోరాట వీరుల ఆశయాలను కొనసాగిస్తాం

ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యులు బాపూరావు

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల త్యాగాలు వృథా కావని, సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు అన్నారు. సోమవారం సాయుధ పోరాట వారోత్సవాలను దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు హాజరై మాట్లాడుతూ.. రైతాంగ సాయుధ పోరాటం మరుపురాని ఘట్టమొని, సాయుధ పోరాట చరిత్ర నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, ఘటికే కోటేశ్వర్, భాస్కర్, సుధాకర్, పేరబోయిన చేరాలు, ఐలోని, గోరంటల సాంబయ్య, యాకూబ్, గీస పాక కొమురయ్య,మెరుగు సుధాకర్, గటికే మొగిలి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్, పరకాల : గ్రామాల అభివృద్ధిలో స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీల పాత్ర కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీపీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని కోరారు. బతుకమ్మ, దసరా, దీపావళీ పండగల దృష్ట్యా అన్ని గ్రామాలల్లో ఏర్పాట్లు ఇప్పటి నుండే చేసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. అనంతరం ప్రజ్వల్ పార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ – వరంగల్ కు చెందిన మారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలకార్మికుల నివారణకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మొత్తం రూ.3,04,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రోడ్డు పనుల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే రేవూరి ఆగ్రహం

రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్ సంగెం : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంగెం మండలం నార్లవాయి క్రాస్ రోడ్ వద్ద రోడ్డు దెబ్బతినడంతో తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. కాగా, సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. పనులు ప్రారంభించి 15 రోజులు కావస్తున్నా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించడంపై సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరు సరిగా లేదని, సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి పాల్గొన్నారు.

సహదేవ్ ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు: బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కెర్ల సహదేవ్ తల్లి కక్కెర్ల కాంతమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, నాయకులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన మహిళా జేఏసీ నాయకురాలు తాళ్లపల్లి సాంబలక్ష్మి భర్త శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న టీజేఎస్ రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస్ మృతుడి భార్య సాంబలక్ష్మితో పాటు ఆమె కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు బొనగాని రవీందర్, షేక్ జావిద్, పరుపాటి రాఘోత్తం రెడ్డి , సాంబ రాజు మల్లేశం, బందెల సదానందం, ఇంద్రసేనా రెడ్డి, సోల్తి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాంబ లక్ష్మిని పరామర్శిస్తున్న నాయకులు

పీఆర్టీయూ దుగ్గొండి కార్యవర్గం ఎన్నిక

అక్షర దర్బార్, దుగ్గొండి : పీఆర్టీయూ తెలంగాణ దుగ్గొండి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎంఏ అజీజ్ జెడ్పీహెచ్ఎస్ దుగ్గొండి, ప్రధాన కార్యదర్శిగా పోలోజు భిక్షపతి, ఎంపీపీఎస్ లక్ష్మీపూర్, అసోసియేట్ అధ్యక్షులుగా వి.వీరన్న, ఎంపీపీఎస్ మల్లంపల్లి, మహిళా ఉపాధ్యక్షులుగా వి. పద్మశ్రీ జెడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి, కార్యదర్శిగా భానుమూర్తి ఎంపీపీ ఎస్ జీడికల్, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి ఎంపీయూపీఎస్ రేకంపల్లి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పూజారి సురేందర్ ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్ , పత్రిక సంపాదక వర్గ సభ్యులు ఎన్విఆర్ రాజు, దుగ్గొండి మండల శాఖ మాజీ అధ్యక్షులు పరుపాటి సుధాకర్ రెడ్డి ,మాజీ ప్రధాన కార్యదర్శి రవికిరణ్ , నల్లబెల్లి మండలాధ్యక్షులు నక్కిరెడ్డి మహేందర్ , గీసుగొండ ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్ , సంగెం మండల అధ్యక్షులు విజయ్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ రఘు, కటకం రఘు, పెండెం భాస్కర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి మల్లయ్య పాల్గొన్నారు.

ఎంఏ అజీజ్
అధ్యక్షుడు

పోలోజు భిక్షపతి
ప్రధాన కార్యదర్శి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

నర్సంపేటలో వినాయకుని నిమజ్జనానికి నిమజ్జనానికి తీసుకెళ్తున్న వినాయక మిత్ర మండలి సభ్యులు

లక్కీడ్రా లో లడ్డు సొంతం చేసుకున్న ప్రిన్సిపాల్ రామరాజు

బిట్స్ లో వినాయక నిమజ్జనంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులు

బైబై గణేశా..

- గంగమ్మ ఒడికి గణనాథులు
- నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు
- ప్రత్యేక పూజలు కోలాటాల మధ్యలో గణేశుల ఊరేగింపులు
- భారీ బందోబస్తు నిర్వహించిన నర్సంపేట డివిజన్ పోలీసులు

అక్షర దర్బార్, నర్సంపేట : అచ్చంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులు ఆదివారం గంగమ్మ వాడికి చేరుకున్నాయి భక్తుల ప్రత్యేక పూజలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన వివిధ వాహనాల్లో ర్యాలీగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు అపస్తులు చోటుచేసుకోండి నర్సంపేట డివిజన్ పోలీసులు ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా నిమజ్జనం వేడుకలు నిర్వహించారు.

గణనాథుడి ఎత్తిన దొంతి అనన్య రెడ్డి

తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. వినాయక నిమజ్జనం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన గణపతికి సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి, శాలిని రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్తె అనన్య రెడ్డి గణనాథుడిని ఎత్తుకుని భక్తిని చాటుకుంది.

నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్ పర్సన్

అక్షర దర్బార్, పరకాల : పరకాల చలివాగులో ఏర్పాటు చేసిన గణనాథుల నిమజ్జన కార్యక్రమానికి పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సంయమనం పాటించి నిమజ్జనాలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, శనిగారపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, పసుల లావణ్య రమేష్, పంచగిరి జయమ్మ హరి, ఏకు రాజు, బెజ్జంకి పూర్ణ చారి, మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేష్ లడ్డు @ రూ.55,100

అక్షర దర్బార్, పైడిపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ మహానగరం పరిధిలోని మూడో డివిజన్ లో గల పైడిపల్లి లోని శ్రీ రాఘవేంద్ర ఆర్టీసీ కాలనీలో గణేశుడు లడ్డు వేలంపాట జరిగింది. శ్రీ రాఘవేంద్ర ఆర్టీసీకాలనీ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు ఇక్కడ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. సోమవారం రాఘవేంద్ర ఆర్టీసీ కాలనీలోని వినాయకుడి మండపం వద్ద జరిగిన వేలంపాటలో రాఘవేంద్ర ఆర్టీసీ కాలనీ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్ రావు రూ.55,100 గణేష్ లడ్డూ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తాడిచర్లలో మహా అన్నదానం

అక్షర దర్బార్ మల్హర్ : అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్ప దానమని తాడిచర్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాజమల్లు మండల అధ్యక్షుడు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాడిచర్ల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకొని స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛన చర్యలు జరగకుండా సోదర భావంతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముడతనపల్లి భూమయ్య ముడతనపల్లి సంపత్ జల్లారపు లక్ష్మయ్య అశోక్ బండి రాజశేఖర్ దేవేందర్ పెనుమండ్ల శ్రీను బుర్ల శీను మరియు పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం

అక్షరదర్బార్, కాశిబుగ్గ: మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమని 21వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అమీర్ పాషా (చోటు బాయ్) అన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా డివిజన్లో ఇంటింటికి వెళ్లి మిఠాయి డబ్బాలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, సర్వమానవ సమానత్వం అనే సుగుణాలు మనిషిని ఉత్తమమార్గంలో పయనించేలా చూపుతాయని ఆయన పేర్కొన్నారు.పవిత్ర హృదయంతో కూడిన ప్రతి మనిషికి ఈ భూమి యావత్తు ప్రార్థనాస్థలమేనన్న మహమ్మద్ ప్రవక్త మాటలు స్ఫూర్తిదాయకమైనవని ఆయన వివరించారు.

మిఠాయి పంపిణీ చేస్తున్న మహమ్మద్ అమీర్ పాషా

రేపే హైదరాబాద్‌లో నిమజ్జనం

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం గణేశ్ నిమజ్జనానికి సిద్ధమైంది. ఈసందర్భంగా గణేష్ నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికు సీపీ ఆనంద్ వివరించారు. ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

రేపు మంత్రి పొంగులేటి రాక..

- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు..
- వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- హన్మకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష
- ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ కలెక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్ : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రేపు నగరానికి రానున్నారు. మంగళవారం జిల్లాలో నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వరంగల్ లోని ఓసిటీ ఎదురుగా గల ఐడిఓసి మైదానంలో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. అదేవిధంగా వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్యతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. మంత్రి పర్యటన కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

సభా వేదికను పరిశీలించిన కలెక్టర్

వరంగల్ నగరంలోని ఓసిటీ ఎదురుగా గల ఐడిఓసి మైదానంలో 17న నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. సభా వేదిక వివిధ, సీటింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఖిలా వరంగల్ లోని అమరవీరుల స్థూపం వద్ద మంత్రి పొంగులేటి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో మంత్రి ప్రారంభించే ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో ఎస్ డి ఎఫ్ బ్లడ్ బ్యాంక్ కౌంటర్, పీఎంఎస్ఎస్వై ఆసుపత్రిలో డయాలసిస్ ఫెసిలిటీ సెంటర్, బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంక్షన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేయూలో మహాన్నదానం

వేణుచారిని సన్మానించిన విద్యార్థులు

అక్షరదర్బార్, హన్మకొండ: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీలోని స్కాలర్స్ హాస్టల్లో ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వకర్మ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు, హన్మకొండలోని తన్విత ఆయుర్వేదిక్ నిలయం ప్రొప్రైటర్ ఐలాపురం వేణుచారి అన్నదానానికి కావాల్సిన బియ్యంతో పాటు సరుకులు, కూరగాయలు వితరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ స్కాలర్స్, ఏబీవీపీ నాయకులు వేణుచారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ స్కాలర్స్ తోపాటు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న విద్యార్థులు

వినూత్న శోభాయాత్ర

అక్షర్ దర్బార్, పరకాల : పద్మనాయక వెలమ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైనది. ప్రస్తుతం ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల వలన ఎంతోమంది అమాయకులు బలవుతున్నారు, ఎన్నో లక్షల కుటుంబాలు సర్వం కోల్పోతున్నారు, అన్ని దేశాలు ఈ యుద్ధాలకు స్వస్తి పలికి, శాంతిని నెలకొల్పాలి అని, హిందూ ధర్మం ప్రకారం వసుధైక కుటుంబం కావాలని ఆకాంక్షింస్తూ, చిన్నారులు చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.